# ప్రజాశక్తి

శనివారం 9 ఆగస్టు 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల


## జిల్లాలో 18 డెంగీ కేసులు

- ప్రతి గ్రామంలో ఫాగింగ్ తప్పనిసరి
- ప్రజలు జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలి
- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి..
- కలెక్టర్ వెంకటమురళి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

జిల్లాలో సీజనల్ వ్యాధులు పెరుగుతున్న నేప థ్యంలో బాపట్ల జిల్లా యం త్రాంగం అప్రమత్తమైంది. శుక్రవారం కలెక్టర్ జె.వెంకట మురళి జిల్లా, మండల స్థాయి అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించి నిర్వహణ చర్యలను సమీక్షించారు. ఇప్పటివరకు జిల్లాలో 18 డెంగీ కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటోందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ఫాగింగ్ తప్పనిసరిగా నిర్వహించాలని, వారంలో ఒక రోజు 'డ్రై డే'గా పాటించి నీటి నిల్వలను తొలగించాలన్నారు. ఫీవర్ సర్వేలు నిరంతరంగా కొనసాగించాల న్నారు. వాటర్ ట్యాంకుల్లో గాంబూషియా చేపలు వదలడం ద్వారా దోమల వద్ధిని నియంత్రించవచ్చని చెప్పారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు, ఐవి ఫ్లూయిడ్లు, మంచాలు ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఆర్ఎంపిలు ప్రాథమిక చికిత్సకే పరిమితమవ్వాలని కలెక్టర్ హెచ్చరించారు. సంక్షేమ హాస్టళ్లలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్య బాధ్యత వార్డెన్లపై ఉందని ▶ 3లో

## రూ.10 కూడా లేకుండా
# వంట ఎలా.?

- టీ కూడా రాని డబ్బుతో ఎలా వండిపెట్టాలో.?
- తక్కువ ఖర్చుతో వండి పెట్టలేక మధ్యాహ్న భోజన కార్మికుల అవస్థలు

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

**టీ ధర రూ.10 కంటే తక్కువ ఉండదు. కానీ ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులకు భోజనం వండి పెట్టడానికి మాత్రం రూ.10 కూడా ఇవ్వడం లేదు. మధ్యాహ్న భోజనం కార్మికులను మాత్రం విద్యార్థులకు పౌష్టికాహారం వండి పెట్టాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది. నిత్యావసరాల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఇంత తక్కువ మొత్తంతో భోజనం వండి పెట్టడం భోజన కార్మికులకు భారంగా మారింది.**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతోంది. ఈ స్కీమ్ అమలుకు కేంద్రం 90 శాతం, రాష్ట్రం వాటా 10 శాతంగా వుండేది. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా తగ్గిస్తూ కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతానికి తగ్గించారు. ప్రస్తుతం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం కింద ప్రభుత్వం బియ్యం, గుడ్లు, చిక్కీలు సరఫరా చేస్తోంది. వంట గ్యాస్, కూరల తయారీలో కందిపప్పు, కూరగాయలు, వంట దినుసులు, రవాణా తదితర ఖర్చులకు ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు రోజుకు ఒక్కరికి రూ.5-85, హైస్కూల్ విద్యార్థులకు ఒక్కరికి రూ.8-90 వంతున చెల్లిస్తారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం పులిహోర, పొంగలి, బిర్యానీ, రాగిజావ, ఎగ్ ఫ్రై రకరకాల మెనూ, రెండు రకాల కూరలు తయారుచేయాలి. నిరంతరం పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఆకాశాన్నంటుతున్న కూరగాయల ధరలు, గ్యాస్ ధరలతో కేటాయించిన బడ్జెట్‌తో ప్రభు త్వ మెనూ వండివార్చడం సాధ్యమేనా.? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. పెరిగిన ధర లతో మెనూ అమలు సాధ్యం కాదంటున్నారు. కంది పప్పు కిలో రూ.150, చింతపండు రూ.240, ఎండు మిర్చి రూ.250, పచ్చి మిర్చి రూ.100, టమోటా రూ.60 దాదాపు ▶ 3లో

## రైతులు ఈ ఏడాదీ నష్టపోవాల్సిందేనా.?

- కనగాల అప్టోయేట్‌లో పేరుకున్న గుర్రపుడెక్క
- తొలగింపు చర్యలు చేపట్టని అధికారులు

6లో ▲

# ఉసురు తీసిన ఈత సరదా..

- చెరువులో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి..
- ఇష్టానుసారంగా మట్టి తవ్వడమే కారణం

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

ఈత సరదా ఇద్దరు విద్యార్థుల ప్రాణాలను బలిగొంది. చెరువులో మునిగి.. లోతు ఎక్కువగా ఉండ టంతో మృత్యువాతపడ్డారు. ఈ ఘట న పెద్దదోర్నాల మండలంలో శుక్ర వారం జరిగింది. మండలంలోని జమ్మిదోర్నాల గ్రామానికి చెందిన విద్యార్థులు పులుకూరి పవన్(14), పులుకూరి అద్భుత్‌కుమార్(16) పాటు మరో ముగ్గురు విద్యార్థులు కలిసి ఆ గ్రామానికి దగ్గరలో గల చిన్నగుడిపాడు చెరువుకు శుక్రవారం ఈతకు వెళ్లారు. ▶ 3లో

చిన్నగుడిపాడు చెరువు ఇదే.., మృతిచెందిన అద్భుత్‌కుమార్, పవన్ (ఫైల్)

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

## ఓటర్ల జాబితా
# ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకించండి

- ఎన్నికల వ్యవస్థకే తీవ్ర ప్రమాదం..
- దొడ్డిదారిన పౌరసత్వ చట్ట సవరణను అడ్డుకోవాలి..
- సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – ఎస్ఐఆర్) ఎన్నికల పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదమని, ఈ ప్రక్రియను దేశంలోని పౌరులందరూ వ్యతిరేకించాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను నిరసిస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళన భాగంగా శుక్రవారం నాడు ప్రకాశం భవన్ వద్ద ధర్నా చేపట్టారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో చేపట్టిన ధర్నాకు సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) పలు ట్రేడ్ యూనియన్లు, ఇతర సంఘాలు మద్దతు ప్రకటించాయి. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. మాబు మాట్లాడుతూ రెండు నెలల్లో జరగ నున్న బీహార్ ఎన్నికల్లో అధికారం కాపాడుకునేందుకు ఓటర్ లిస్టులో డబుల్ ఎంట్రీలు, విదేశీ ఓటర్లు ఉన్నారనే నెపంతో ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా 64 లక్షల ఓట్లు తొలగించినట్లు దుయ్యబట్టారు. ఎన్నికల సంఘం ఓటుహక్కు కోసం ▶ 3లో

# వివాహ వేడుకల్లో లలిత్ సాగర్

ప్రజాశక్తి-దర్శి

స్థానిక పట్టణంలోని సందువారిపాలేనికి చెందిన తాండవ, సందు వారి వివాహ వేడుకలకు టిడిపి నియోజకవర్గ నాయకులు కడియాల లలిత్ సాగర్ హాజరయ్యారు. నూతన వధూవరులు రాయుడు - అనూషలను ఆశీర్వదించారు. టిడిపి నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, నాయకులు పుల్లలచెరువు చిన్న, మారెళ్ల వెంకటేశ్వర్లు, యాదగిరి వాసు, కర్ణ శ్రీను, అభిమానులు పాల్గొన్నారు.

పెళ్లి బృందంతో లలిత్ సాగర్


## పాస్పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణానికి చెందిన కొండ్రెడ్డి సాయి వంశీకృష్ణారెడ్డి తండ్రి నాగమల్లేశ్వరరెడ్డికి చెందిన T2515795 నెంబరుగా గల ఒరిజినల్ పాస్‌పోర్టు కనిగిరిలోని పామూరు బస్టాండ్ లో బస్సు దిగి ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఇంటికి వెళ్ళు క్రమంలో పోయినది. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు

ఇట్లు
**కొండ్రెడ్డి సాయి వంశీకృష్ణారెడ్డి**
**తండ్రి నాగమల్లేశ్వరరెడ్డి**
**8-1-1/A ,ఆర్టిసి బస్టాండ్ వద్ద**
**కందుకూరు రోడ్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా .**
సెల్: **8520921893**


**మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S. No:10/2025**

శింగారెడ్డి తిరుపతిరెడ్డి ... వాది

వర్సెస్

దేరంగుల రవణయ్య @ దేరంగుల రవణయ్య ... ప్రతివాది

***To,***
దేరంగుల రవణయ్య @ దేరంగుల రవణయ్య
తండ్రి కొండయ్య, పోతవరం గ్రామం, పొదిలి
మండలం, ప్రకాశం జిల్లా.

**దావా సమను**

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము మీకు తే:11-08-2025ది నకు వాయిదా కలదు. సదరు తేదీన ఉదయం గం.10:30ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

**వాయిదా తేదీ: 11-08-2025** ఇట్లు
**తాటికొండ రామ మోహన్‌రావు,**
బి.ఎ.,బిఎల్, అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :**9885636729.**

**మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**O.S.No:251/2024**

కందుకూరి శారదా ప్రసాదు @ శారదా ప్రసాద్ ... వాది

వర్సెస్

మాకినేని అమర సింహం ...ప్రతివాది

***To,***
మాకినేని అమర సింహం తండ్రి వెంకట
నరసింహం, కేరాఫ్ పెట్రోల్ బంకు,
చిన్న బస్టాండ్ ఒంగోలు రోడ్డు, పొదిలి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

**దావా సమను**

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోట్ల పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము మీకు తే:01-09-2025ది నకు వాయిదా కలదు. సదరు తేదీన ఉదయం గం.10:30ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

**వాయిదా తేదీ: 01-09-2025** ఇట్లు
**తాటికొండ రామ మోహన్‌రావు,**
బి.ఎ.,బిఎల్, అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :**9885636729.**

**నోటీసు U/or.21. R.54 of CPC**
**చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,**

**E.P. No.18/2023**
**In**
**O.S.No. 410/2021**

Between:
పొట్టి కృష్ణమూర్తి, తండ్రి గురవయ్య,
వయసు 77 సం.లు, హిందు,
వ్యాపారము మరియు నివాసం చీరాల
......డిక్రీ హోల్డర్

V/s.

పేర్ల అరుణ వగైరా ....జడ్జిమెంట్ డెటార్స్

***To:***
1. పేర్ల అరుణ, భర్త లేట్ సుబ్రాహ్మనేశ్వర గుప్త, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.
2. పేర్ల లక్ష్మి కుమారి, భర్త రాఘవయ్య, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటీ
3. పేర్ల పవన్, తండ్రి లేట్ సుబ్రాహ్మనేశ్వర గుప్త, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటీ
4. పేర్ల రాఘవగుప్త,తండ్రి లేట్ సుబ్రాహ్మనేశ్వరగుప్త, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.
5. పేర్ల పద్మలత, @ ముద్దాల పద్మలత, భర్త పృధ్వీ కాశి విశ్వనాథ్, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.

పై నెంబర్ E.P.ని డిక్రీ హోల్డర్ అయిన పొట్టి కృష్ణమూర్తిగారు,EPషెడ్యూలు దాఖలా స్థిరాసులను జప్తుచేసిన అనంతరం వేలం వేసి, వచ్చిన సొమ్మును ఇప్పించవలసినదిగా కోర్టువారిని కోరుచూ, దాఖలు చేసియున్నారు. ఇందునిమిత్తమై మీకు ఏమయినా అభ్యంతరములు ఉన్న యెడల ది.16-09-2025వ తేదిన ఉదయం 10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయుటమైనది.

**కోర్ట్ వారి ఆదేశాల ప్రకారము ప్రకటన జారి చేయువారు**
**బండారుపల్లి హేమంత్ కుమార్**
**అడ్వకేట్ & నోటరి (భారత ప్రభుత్వం)**
**చర్చి కాంపౌండ్, చీరాల - 523157**

**దావా సమన్లు (Or. 5R. 1 & 5)**
**చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,**

**O.S.No. 338/2024**

Between:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, చీరాల
Rep.by its Chief Manager ....వాది

V/s.

S.H.N rep.by its Propertier
కొల్లా సుధీర్ కుమార్ ...ప్రతి వాదులు

***To***
S.H.N. ఫ్యాషన్స్ rep.by its Propertier
కొల్లా సుధీర్ కుమార్, S/o రామారావు, ఫ్లాట్ నెం: G2, గ్రౌండ్ ఫ్లోర్, వెంకటాద్రి టవర్స్, స్వర్ణ గేటు దగ్గర, పాపరాజుతోట, చీరాల.

పై నెంబర్ దావాని వాది అయిన బ్యాంకు వారు ప్రతివాది అయిన నీనుండి బ్యాంకుకు రావలసిన లోను బకాయిని రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసియున్నారు. ఇందు నిమిత్తమై ప్రతివాది అయిన నీకు ఏమయినా అభ్యంతరములు ఉన్న యెడల ది.25-09-2025వ తేదిన ఉదయం 10.30ని.లకుపై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మనవి చేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయుటమైనది.

**కోర్ట్ వారి ఆదేశాల ప్రకారము ప్రకటన జారి చేయువారు**
**బండారుపల్లి హేమంత్ కుమార్**
**అడ్వకేట్ & నోటరి (భారత ప్రభుత్వం)**
**చర్చి కాంపౌండ్, చీరాల - 523157**


## పాస్‌పోర్టు పోయినది

మార్కాపురం పట్టణానికి చెందిన బచ్చు దేవిక, తండ్రి: బదిరీ నారాయణ నకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది.పాస్‌పోర్టు నెం: W5472495. జిరాక్స్ తీయించేందుకు వెళుతుండగా నెహ్రూ బజారులో జారిపోయినది. వెతికినా కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల తమకు అంద జేయగలరని మనవి.

**బచ్చు దేవిక,**
తండ్రి: బదిరీ నారాయణ
సెల్: **9703742168.**


## లీగల్ నోటీసు

***To,***
దోగిపర్తి సుధీర్ కుమార్ తండ్రి నాగేశ్వరరావు, రామచంద్రపురం, మెదక్, హైదరాబాద్, తెలంగాణరాష్ట్రం.

నా క్లయింట్లు అయిన 1.వెలిశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి నరసయ్య(లేట్), నివాసం పొదిలి గ్రామం, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, 2. నగరం నాగరాజు, తండ్రిమల్లికార్జునరావు, కొరిటపాడు, గుంటూరు, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా, అనువారు మాకు ఇచ్చిన సంజాయిషీ పురస్కరించు కొని యావన్మందికి తెలియజేయునది ఏమనగా.....

తెలంగాణరాష్ట్రం,హైదరాబాద్, మెదక్, జ్యోతి నగర్, రామచంద్రపురం కాపురస్తుడు దోగిపర్తి సుధీర్ కుమార్, తండ్రి నాగేశ్వరరావు, అయిన నీవు, నీకు హక్కు గల రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్:3833/2016, తేదీ:10-10-2016న పొదిలి సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ చేయించుకున్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నీవు, నా క్లయింట్లకు విక్రయించుటకు ఖరారు చేసుకుని విక్రయ ఖరారు మొత్తము రూ.1,20,00,000/-(అక్షరముల ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు) దానిలో అడ్వాన్సుగా రూ.20,00,000/-(అక్షరముల ఇరవై లక్షల రూపాయలు) మధ్యవర్తులు అయిన కలువా వెంకటేశ్వర్లు, కలువా మోహన్ వారి ద్వారా నీవు రొక్కము తేదీ11-11-2022 నా పొంది తదుపరి కాల పరిమితి లేకుండా రిజిస్టర్ రోజున మిగతా క్రయ ధనము ఇచ్చేటట్లు ఒప్పందం కుదుర్చుకుని ఉన్నారు. తదుపరి షెడ్యూల్ ఆస్తి విలువ పెరిగినందు వలన నీకు దుర్బుద్ధి పుట్టి, మోసపూరితముగా, దుష్ట ఆలోచనతో, మిగతా క్రయ ధనముతో నా క్లయింట్లు సిద్ధంగా ఉన్నను, నీవు కావాలని కాలయాపన చేయుచూ, వేరే వారికి అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నారని నా క్లయింట్లకు తెలిసి వచ్చినది. ఒకవేళ ఆ విధంగా అమ్మినను, వేరే వారు కొనినను చట్ట ప్రకారం చెల్లదని యావన్మందికి తెలియజేయడం అయినది. అంతేగాక నా క్లయింటు శ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో దావా వేసి నీపై ఈ షెడ్యూలు ఆస్తిని పొందడమే కాక, అందుకు అయ్యే యావత్తు ఖర్చులు వసూలు చేయడమే కాక, నీపై తగిన క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

**షెడ్యూలు**

ప్రకాశం జిల్లా ఒంగోలు స. రి., పొదిలి స. డి, పొదిలి మండలం, పొదిలి నగర పంచాయతీ, పొదిలి గ్రామ సర్వేనెంబర్:174/1రు దాఖలా య.1.65 సెంట్లు, సర్వేనెంబర్:174/2రు య.0.79 సెంట్లు, మొత్తం వెరసి య.2.44 సెంట్లు భూమికి హద్దులు :- **తూర్పు:** నీ తాలూకు భూమి. **దక్షిణం:** నీ తాలూకు భూమి. **పడమర:** కొండవేటి రామచంద్రరావు వగైరా భూములు. **ఉత్తరం:** కొండవేటి రామచంద్రరావు వగైరాల భూమి.

ఈ హద్దులలో య.2.44 సెంట్లు భూమిన్నూ మరియు మామూలు దారి హక్కులతో సహ.

**ప్రదేశం: పొదిలి**
**తేదీ :08-08-2025** ఇట్లు
**బొమ్మరాజు సురేష్ కుమార్,**
**అడ్వకేట్,**
**పొదిలి, ప్రకాశం జిల్లా.**
సెల్ :**9866280305.**

**జనరల్ నోటీసు**
**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో ఒంగోలు**

**G.W.O.P.NO 21/2024**

Between
నల్లమల్లి సౌజన్య దేవి ...పిటీషనరు

వర్సెస్

నల్లమల్లి రామ్ కుమార్ ...రెస్పాండెంట్

నల్లమల్లి సాయి స్మరణ్ మరియు నల్లమల్లి సాయి సురేష్ లకు తను గార్డెయన్ అని నల్లమల్లి సౌజన్య దేవి పై నెంబర్ పిటిషన్ దాఖలు చేసి మైనర్లు అయిన సాయిస్మరణ్, సాయి సురేష్‌ల పేరున ఉన్న షెడ్యూలు దాఖలా ఆస్తిని వారి విద్య మరియు ఇతర అవసరముల నిమిత్తం విక్రయించుటకు అనుమతి కోరియున్నారు కాన సదరు అనుమతి ఇచ్చుటకు ఎవరికైనను ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల తేదీ 01- 09- 2025 ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు.

**షెడ్యూలు**

ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్- ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్- ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్- పోతురాజుపాలెం అన్నవరప్పాడు 6వ వార్డు, 6వ బ్లాకు స. నెం.105, ప్లాట్ నెంబరు 87,తూర్పు 45 గదులు 13 చ . అడుగులు ఖాళీ స్థలమునకు హద్దులు
**తూర్పు :** 40 అడుగుల రోడ్డు
**దక్షిణం :** 40 అడుగుల రోడ్డు
**పడమర :** ప్లాట్ నెంబర్ 87 తాలూకు మిగులు స్థలం
**ఉత్తరం :** బీప్లాట్ నెంబర్ 88
ఈ హద్దులలోని 3250 చ.అ. స్థలం లేదా 361.1 చ.గ.ల.స్థలం

**// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //**

ఇట్లు
**నరసింగోలు శ్రీనివాస్ ప్రసాద్**
**అడ్వకేట్, ఒంగోలు**

**మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**IA NO. 49/2022**
**OS NO. 638/2018**

మధ్యలో
రెడ్డిమోలు సుజాత వగైరా ...పిటీషనర్లు/వాదులు

మరియు

కురుగంటి హనుమాయమ్మ (చనిపోయినది)
వగైరాలు ....... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

ప్రపోస్ట్ 6" **Defendant** :-
దేవరపల్లి హరికృష్ణా రెడ్డి తండ్రి లేటు వెంకటేశ్వర రెడ్డి హిందువు వయస్సు 40 సం!!లు, నివాసము కొత్తూరు, కనిగిరి పట్టణం మరియు మండలము, ప్రకాశం జిల్లా.

ప్రపోస్ట్7 **Defendant** :-
దేవరపల్లి సుధీర్ రెడ్డి తండ్రి లేటు వెంకటేశ్వరరెడ్డి హిందువు వయస్సు 37 సం.లు, నివాసము కొత్తూరు, కనిగిరి పట్టణం మరియు మండలము, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పిటీషనర్లు/ వాదులు ఈ దావాలోని ఒకటి నుండి నాలుగు ప్రతివాదులు పై పర్మినెంటు ఇంజక్షన్ దావా దాఖలు చేసి విచారణ నిల్వలో ఉన్న కాలములో పై తెలిపిన కురుగంటి హనుమాయమ్మ (1వDefendant) మరణించి నందున మిమ్మల్ని వారసులుగా చెర్చగలందులకు పై నంబరు పిటీషను దాఖలు చేయగా సదరు పీటిషనులో మీకు అనేక ప్రర్యాయములు కోర్టు వారు నోటీసులు పంపినను మీకు అనివార్య కారణముల చేత అవి చేరుటలేదు. కావున గౌరవనీయులు అయిన పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలుయజేయుట ఏమనగా తేది 12.08.20025న సదరు దావా వాయిదా ఉన్నందు న, సదరు తేదీన మీరు ఉదయము గం.10.30 లకు మీరు స్వయముగా గాని లేదా మీ అద్వకేటు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షము న సదరు పిటిషన్ పైకోర్టు వారు విచారించి తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయ డమైనది

**// పై కోర్టు ఉత్తర్వుల మేరకు //**

**వాయిదా తేదీ: 12-08-2025**
**స్థలం: ఒంగోలు**
**తేది: 08-08-2025** ఇట్లు
**కాసు అంజి రెడ్డి**
**అడ్వకేటు, ఒంగోలు.**
**Cell No. 9440591544.**

**కోర్టు వారి సమనులు**
**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి**

**O.S. No:58/2024**

కెనరా బ్యాంక్ కొరిశపాడు బ్రాంచ్ తరుపున
మేనేజర్ గారు ...... వాది

మరియు

గుంటుపల్లి రాము మరియు మరొకరు
.....ప్రతివాదులు

***To***
1. గుంటుపల్లి రాము, తండ్రి ఆంజనేయులు, N.S.R.C., O & M సబ్ డివిజన్, అద్దంకి టౌన్, అద్దంకి మండలం, బాపట్ల జిల్లా

1వ ప్రతివాది అయిన మీపై, వాది అయిన కెనరా బ్యాంక్ కొరిశపాడు వారు తమ బాకి రాబట్టు కోనుటకు, మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో O.S No.58 /2024 దావా వేయగా, 1వ ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయ ములు దావా సమన్లు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది :03-09-2025న ఉదయం గం 10:30 ని:లకు మీరు స్వయంగా గాని లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు తెలియజేసుకోనవలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని తెలియజేయదమైనది.

**వాయిదా తేది : 03-09-2025**
**అద్దంకి**
**తేది: 08-08-2025** ఇట్లు
**నాదెండ్ల దశరధరామయ్య**
**వాది తరుపు అడ్వకేట్**
సెల్ నెం : **9701488099**

**నోటీసు U/or.21, R.54 of CPC**
**చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,**

**E.P.No. 17/2023**
**In**
**O.S.No. 289/2021**

Between:
దేవకి సుబ్బారావు తండ్రి వెంకటేశ్వర్లు,
వయసు 66 సం.లు, హిందూ, వ్యాపారము
మరియు నివాసం డోర్ నెం. 3-21
MGC హౌసింగ్ కాలనీ, చీరాల ....డిక్రీ హోల్డర్

V/s

పేర్ల అరుణ వగైరా ...జడ్జిమెంట్ డెటార్స్

***To:***
6. పేర్ల అరుణ, భర్త లేట్ సుబ్రాహ్మనేశ్వర గుప్త, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.
7. పేర్ల లక్ష్మి కుమారి, భర్త రాఘవయ్య, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి
8. పేర్ల పవన్, తండ్రి లేట్ సుబ్రాహ్మనేశ్వర గుప్త, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి
9. పేర్ల రాఘవగుప్త,తండ్రి లేట్ సుబ్రాహ్మనేశ్వరగుప్త, చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.
10. పేర్ల పద్మలత, @ ముద్దాల పద్మలత, భర్త పృధ్వీ కాశి విశ్వనాథ్. చిరునామా: డోర్ నెం. 20-12-145, సంతబజారు, చీరాల మునిసిపాలిటి.

పై నెంబర్ E.P.ని డిక్రీ హోల్డర్ అయిన చిన్ని లీలాధారరావుగారు, EP షెడ్యూలు దాఖలా స్థిరాస్తులను జప్తు చేసిన అనంతరం వేలం వేసి, వచ్చిన సొమ్మును ఇప్పించవలసినదిగా కోర్టువారిని కోరుచూ, దాఖలు చేసియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమయినా అభ్యంతరములు ఉన్న యెడల ది. 16-09-2025 వ తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మనవి లేనిచో మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా చేసుకొనవలెను. తెలియచేయుటమైనది.

**కోర్ట్ వారి ఆదేశాల ప్రకారము ప్రకటన జారి చేయువారు**
**బండారుపల్లి హేమంత్ కుమార్**
**అడ్వకేట్ & నోటరి (భారత ప్రభుత్వం)**
**చర్చి కాంపౌండ్, చీరాల - 523157**

# పెద్దపులి దాడిలో ఎద్దులు మృతి

గాయపడిన ఎద్దు

ప్రజాశక్తి-అర్ధవీడు

పెద్దపులి దాడిలో రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన అర్ధవీడు మండలం, గన్నెపల్లి-వెలగలపాయ గ్రామాల సమీపంలోని పోలేరమ్మ కొండ (చింతమానుకుంట) వద్ద గురువారం జరిగింది. ఎద్దుల యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు లాగానే నల్లమల అటవీ ప్రాంతమైన పోలేరమ్మ కొండకు మేత కోసం గురువారం రోజు కూడా వెళ్లాయి. అయితే ఆరోజు చీకటి పడేదాకా ఎద్దులు రాకపోవడంతో మరుసటి రోజు అయిన శుక్రవారం వెలగలపాయ గ్రామానికి చెందిన దున్న రమణయ్య, హనుమకొండ యేసయ్యలుర ఎద్దుల కోసం వెతికారు. కొండ చెట్లలో చనిపోయిన ఎద్దులను చూసి పెద్ద పులి చంపేసి ఉండొచ్చని ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు. మృతి చెందిన ఎద్దుల విలువ రూ.1,40,000 ఉంటుందని యజమానులు తెలిపారు. శుక్రవారం నాడు ఫారెస్టు అధికారులు సంఘటన స్థలానికి

సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

చేరుకొని పులి సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో కెమెరాలు ఏర్పాటు చేశారు. వెలగలపాయ ఈస్ట్ అండ్ వెస్ట్ బీట్ ఆఫీసర్స్ అబ్దుల్ గఫార్, వాసగిరి రాజేష్, వెలగలపాయ సెక్షన్ ఆఫీసర్ మంగే నాయక్, బాదరయ్య సచిన్‌లు పరిసరాలు పరిశీలించారు. నష్టపోయిన ఎద్దుల యజమానులకు పరిహారం కోసం రిపోర్ట్ రాసి పై అధికారులకు తెలియపరిచి నష్టపరిహారం వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. పరిసర గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులి వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదని, అటవీ అధికారులు మీకు అందుబాటులో ఉంటారని తెలియజేసారు. ప్రతిరోజూ పులి కదలికలను పరిశీలిస్తున్నామని అధికారులు తెలిపారు.

## గాయపడిన మహిళ మృతి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మృతి చెందిన తిరుపతమ్మ

శింగరాయకొండలోని గురుకుల పాఠశాల వద్ద మోటార్ బైక్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో గాయపడి మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. కొండేపి మండలం కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన గుంజి వెంకట తిరుపతమ్మ(58) గురువారం తన మోటార్ బైక్‌పై వెళుతూ స్కార్పియో కారును ఢీకొంది. వెంటనే ఆమెను స్థానిక ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లి పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో ఒంగోలుకు తరలించారు. ఒంగోలులో చికిత్స పొందుతూ శుక్రవారం మతి చెందినట్లు ఎస్ఐ బి.మహేంద్ర తెలిపారు. ఏఎస్ఐ బేగ్ ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సిబ్బందితో సమావేశమైన సిఐ సుధాకర్

## 3 కిలోల గంజాయి స్వాధీనం

### రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

పూరీ ఎక్స్‌ప్రెస్ రైలులో 3 కిలోల గంజాయి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా రాష్ట్రంలో చేపట్టిన చర్యల్లో భాగంగా ప్రకాశం జిల్లా పోలీసులు ఒంగోలు రైల్వే స్టేషన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఆర్పీఎఫ్, జీఆర్పీ సిబ్బంది, మరియు మాదకద్రవ్యాలను గుర్తించే డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఈ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్శిల్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల వద్ద ఉన్న బ్యాగులు మరియు ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా తనిఖీ చేశారు. పూరి ఎక్స్‌ప్రెస్ రైలులో మూడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మరియు ఐదుగురు అనుమానితుల వ్యక్తులను అదుపులోకి తీసుకొని తదుపరి దర్యాప్తు నిమిత్తం జిఆర్పి పోలీసులకు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్‌ను మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం ముఖ్య ఉద్దేశమని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీల్లో ఎస్సైలు ఆంజనేయులు, శ్రీకాంత్, మధుసూదన్ రావు, చెంచయ్య, ఆర్పీఎఫ్, జీఆర్పీ అధికారులు, ఈగిల్ టీం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

## రూ..10 కూడా లేకుండా.. వంట ఎలా.?

(మొదటిపేజీ తరువాయి)

అన్ని కూరగాయల ధరలు రూ.60 పై బడి ధర పలుకుతుంది. గ్యాస్ రూ.వెయ్యి వెచ్చించాలి. ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ఇచ్చే రూ.5-85, రూ.8-90 ఏమాత్రం గిట్టుబాటు కాదని వాపోతున్నారు. కనీసం రూ.20 లెక్కన ఇస్తేనే పని చేయగలమని కార్మికులు స్పష్టం చేస్తున్నారు.

**బిల్లుల మంజూరులో జాప్యం..**

డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజన పథకం ప్రకాశం జిల్లాలో 39 (ఒంగోలు రూరల్‌తో) మండలాల్లోని సుమారు 3150 పాఠశాలల్లో సుమారు 1.75 వేల మంది విద్యార్థులకు అమలవుతోంది. వీరికి వండి వడ్డించడానికి 4,118 మంది (వంటపని వారు/సహాయకులు) కార్మికులు పనిచేస్తున్నారు. నెలల తరబడి బిల్లులు రాకపోయినా వడ్డీలకు అప్పులు తెచ్చి, మెడలో పుస్తెలు తాకట్టుపెట్టి మరీ పిల్లలకు వండి పెడుతున్నారు. మరో వైపు మెనూ ఛార్జీలకు సంబంధం లేకుండా రోజుకో వంటకంతో ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం తయారుచేసి పెట్టాలంటున్నారు. 2003 నుండి ప్రారంభమైన ఈ పథకం 2010 వరకు వేతనాలు లేకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించింది. 2004లో సిఐటియు మధ్యాహ్నభోజన కార్మికుల యూనియన్ ఏర్పాటుచేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగా ప్రస్తుతం రూ.3 వేలు పొందుతున్నారు.

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం కార్మికులుగా గుర్తించి కనీసం రూ.10 వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. వంట గ్యాస్ కూడా ప్రభుత్వమే సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, సామాజిక భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వర్కర్లను తొలగించి తమకు అనుకూలురైన వారిని అధికారపార్టీ నేతలు నియమించడం జరుగుతోంది. స్కూల్స్ విలీనం పేరుతో వర్కర్లను తొలగిస్తున్నారు. ఇటువంటి సమస్యలకు పరిష్కారం చూపాలని వంట కార్మికులు కోరుతున్నారు.

**'భోజన' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**- పెంట్యాల కల్పన, జిల్లా ప్రధాన కార్యదర్శి**

**ఎపి మధ్యాహ్న భోజన పథక కార్మిక యూనియన్**

ఇప్పటికైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజనం కార్మికుల ఆందోళనను గమనించి బడ్జెట్ పెంచి పేద విద్యార్థులకు బడి భోజనానికి ప్రాధాన్యతనిస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. దీంతో పాటు ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు, బిల్లులు వచ్చేలా ప్రభుత్వాలు శ్రద్ధ తీసుకోవాలి. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలి. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు. మౌలిక సదుపాయాలు కల్పించాలి. గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి.

## జిల్లాలో 18 డెంగీ కేసులు

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. వైద్య సిబ్బంది ప్రతి డెంగీ కేసును ఖచ్చితంగా నివేదించాలని, సమయానికి సమాచారం అందితే మెరుగైన చికిత్స కల్పించగలమన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని సూచించారు. తాగే నీటికి మూతలు వేయాలని, ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందన్న హామీ ఇచ్చారు. సెలవు దినాలలోనూ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పంచాయతీల్లో పారిశుధ్యంపై మానిటరింగ్ పెంచాలని డీపీఓను, హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బందాలను ఏర్పాటు చేయాలని డీఎంహెచ్‌ఓకు సూచించారు. తాగే నీటి ట్యాంకుల శుభ్రతపై చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు, పాఠశాలల్లో డెంగ్యూపై అవగాహన తరగతులు నిర్వహించాలని విద్యాశాఖను ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఈ. అనంతరాజు, జిల్లా వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉసురు తీసిన ఈత సరదా

(మొదటిపేజీ తరువాయి)

కొందరు వ్యాపారులు చెరువులో వారి ఇష్టానుసారంగా తవ్వి మట్టిని తరలించి ఉండటంతో.. అక్కడ పెద్ద పెద్ద గోతులు పడి ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షానికి చెరువు నిండా వర్షపు నీరు వచ్చి చేరడంతో గోతులు ఉన్న విషయం తెలియక ముందుగా పవన్, అద్భుత్‌కుమార్‌లు ఈత కొట్టేందుకు చెరువులోకి దిగారు. దిగడంతోనే గోతుల్లోకి వెళ్లి అవి బాగా లోతుగా ఉండడంతో వారిద్దరూ మునిగిపోయారు. చెరువులోకి దిగేందుకు సిద్ధంగా ఉన్న మరో ముగ్గురు.. ఇది చూసి.. భయంతో పరుగులు తీసి విషయాన్ని వారి గ్రామస్తులకు తెలిపారు. హుటాహుటిన వారి బంధువులు, గ్రామస్తులతో పాటు చిన్నగుడిపాడు గ్రామస్తులు కూడా చెరువు దగ్గరకు వచ్చారు. వారిద్దరినీ బయటకు తీశారు. అప్పటికే వారిద్దరూ మృతిచెందారు.

- పులుకూరి పవన్‌కు తండ్రి లేడు. తల్లి కూడా అంధురాలే. ఆ విద్యార్థి పెద్దదోర్నాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు.

- పులుకూరి అద్భుత్ కుమార్ తల్లిదండ్రులు కూలి పనులు చేసి జీవనం సాగిస్తున్నారు. ఈ విద్యార్థి పెద్దదోర్నాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతిచెందిన ఈ ఇద్దరు విద్యార్థులూ దళితులే.. వీరిద్దరి మృతితో జమ్మిదోర్నాలలోని దళితవాడలో విషాదఛాయలు అలుముకున్నాయి. పెద్దదోర్నాల ఎస్సై పి.మహేష్ ఘటనాస్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**నేతల దిగ్భ్రాంతి..**

జమ్మిదోర్నాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఈతకు వెళ్లి మృతి చెందడం పట్ల యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకించండి..

(మొదటిపేజీ తరువాయి)

పౌరసత్వానికి నిర్దేశించిన డాక్యుమెంట్స్ ప్రామాణికంగా చెప్పడం వెనుక ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండా దొడ్డిదారిన పౌరసత్వం అమలు చేసేందుకేనని దునుమాడారు. తాను భారత పౌరుడినని నిరూపించుకోవాల్సిన బాధ్యతను ఓటర్లపై పెట్టడమంటే రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు నిరాకరించడమేనన్నారు. ఓటర్ల జాబితా పూర్తిగా పరిశీలన కాకముందే బీహార్లో పెద్దఎత్తున విదేశీ ఓటర్లు వున్నట్లు బయటపడ్డాయని ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు ప్రచారం చేయడం వెనుక ముస్లింలకు పౌరసత్వం నిరాకరించేందుకు కుట్రగా పేర్కొన్నారు. ఎస్ఐఆర్ మీద సుప్రీంకోర్టులో వేసిన కేసును విచారించిన ధర్మాసనం ఓటరు ధ్రువీకరణకు ఎంచుకున్న 11 పత్రాల్లో ఆధార్ కార్డు, ఎన్నికల సంఘం ఇచ్చిన ఓటరు కార్డు, రేషన్ కార్డులు కాకుండా నిర్దేశించిన డాక్యుమెంట్ తాను కూడా చూపలేనని న్యాయమూర్తే వ్యాఖ్యానించడం గుర్తించాలన్నారు. బతుకుదెరువు కోసం వలస వచ్చిన వారిని దేశద్రోహులుగా పరిగణించడం దుర్మార్గమని, మనదేశం నుంచి సుమారు 30 కోట్ల మంది ప్రపంచ దేశాల్లో ఉన్నారని గుర్తుచేశారు. బిజెపి వివిధ చట్టాల పేరుతో మత విభజన కోసం చేసే ప్రయత్నలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

సిపిఎంఎల్ (న్యూ డెమోక్రసీ) జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్ మాట్లాడుతూ బిజెపి అధికారం అడ్డుపెట్టుకొని మతసామరస్యాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేస్తుందని దుయ్యబట్టారు. ప్రతిపక్షపార్టీల ఓట్లను తొలగిస్తూ ఓటర్ల హక్కులను, రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నట్లు దునుమాడారు. సుప్రీం కోర్టు సయితం జోక్యం చేసుకునే పరిస్థితిలేదని, బిజెపి దుశ్చర్యలను అడ్డుకోవాలని కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి జరిగే ఓట్ల సవరణ ప్రక్రియ ముందుగా చేపట్టడం ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం అమలులో భాగమని దుయ్యబట్టారు. ఎన్నికల వ్యవస్థను అపహాస్యం చేసే ఈ ప్రక్రియ ను ప్రజలందరూ తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి శేషయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రమేష్, సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు, జిల్లా కమిటీ సభ్యులు జుజ్జూరు జయంతిబాబు, కాలం సుబ్బారావు, బంకా సుబ్బారావు, బి రఘురామ్, వి బాలకోటయ్య, కెజి మస్తాన్, టి రాము, పెంట్యాల కల్పన, ఉబ్బా ఆదిలక్ష్మి, నగర కార్యదర్శివర్గ సభ్యులు జి రమేష్, జిల్లా నాయకులు జి శ్రీనివాసులు, నగర నాయకులు దామా శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసులు, టి మహేష్, సిహెచ్.మహేష్, టి.భక్తసింగ్‌రాజు, సిహెచ్.లక్ష్మినారాయణ, బివి.రావు, సిహెచ్.రాంబాబు, టిసిహెచ్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి దుర్మార్గాలకు అంతే లేదు : సిపిఎం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

**ప్రజాశక్తి - బాపట్ల**

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏదో ఒకరకంగా అధికారంలోకి రావడానికి అనేక దుర్మార్గకరమైన పద్ధతులను అవలంబిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతంలో జరిగిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను వ్యతిరేకించండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడండనే అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులతో కలిసి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం నేరుగా ఎన్నికల కమిషన్‌ను తమకు అనుకూలంగా వాడుకుంటుందని ఆరోపించారు. గతంలో ఎన్నికల కమిషన్ నియామకం ఎలా జరుగుతుందనే అంశం ప్రతి ఒక్కరికి తెలుసని, నరేంద్ర మోడీకి అనుకూలమైన ఎన్నికల కమిషన్‌ను నియమించు కొనేందుకు బిజెపి అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందని అన్నారు. సార్వత్రిక వయోజన ఓటు హక్కు 18ఏళ్ళు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావచ్చని, ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలకు దేశంలో అనేక సంస్థలు రోడ్డు మీదకు వస్తున్నాయని అన్నారు. బీహార్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ ఆ రాష్ట్రంలో 7.90కోట్ల మందిపైగా ఓటర్లకు 22 రోజులు గడువు ఇచ్చి రాష్ట్రంలో ఉండే ఓటర్లంతా నిజమైన ఓటర్లేనని నిరూపించుకోండని అంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఓటరు ఐడి కార్డు, ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డుతో పని లేకుండా తమ పూర్వకుల వివరాలు తెలియచేయాలని ఎన్నికల కమిషన్ హుకుం జారీ చేసిందని అన్నారు. 4కోట్ల పైచిలుకు ఓటర్లు మాత్రమే నిజమైన ఓటర్లని, మిగతా 2.93కోట్ల మందిపైగా ఓటర్లు బీహార్ పౌరు లేనని నిర్ధారణ చేసుకోవాలని చెబుతోందని అన్నారు. ఈ రాష్ట్రానికి చెందిన ఓటరేనని నిర్ధారణ చేసుకునేందుకు కావలసిన ఆధార్ కార్డు, ఓటరు గుర్తింపు కార్డు చెల్లదని చెబుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డు అన్నిటికీ ఆధారం అన్నారు. ఇక్కడ దానికి విలువ లేకుండా ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఓటర్ కార్డు చెల్లనప్పుడు ఆ కార్డును ఎన్నికల కమిషన్ ఎందుకు మంజూరు చేసిందని ప్రశ్నించారు. బీహార్‌లో జరుగుతున్న ఈ తంతుతో 65లక్షల మంది ప్రజలు వారి గుర్తింపు కోల్పోయారని అన్నారు. ఇదంతా ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని బిజెపి ఆడుతున్న నాటకంలో భాగమేనని అన్నారు. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న తీరును ప్రజలు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. రానున్న రోజుల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు లౌకిక, ప్రజాతంత్ర వాదులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలు దీనిపై నోరు మెదపడం లేదన్నారు. ఎవరు గట్టిగా మాట్లాడితే నరేంద్ర మోడీ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందోననే భయం రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు పట్టుకుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీలు అందరిని కలుపుకొని ఎన్నికల కమిషన్ దుర్మార్గాలపై ఆందోళన చేస్తామని అన్నారు. దీనిపై భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సమాజ్ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు, బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు గుదే రాజారావు, కాంగ్రెస్ నాయకులు దోనేపూడి రవి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి కొండయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిపిఎం నాయకులు కె నాగేశ్వరరావు, కె శరత్, టి సుభాషిణి పాల్గొన్నారు.

**రేపల్లె :** దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్)ను వ్యతిరేకిస్తూ స్థానిక అంబేద్కర్ భవనం వద్ద రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని, ఓటుహక్కుకి తూట్లు పొడిస్తూ మోడీ, అమిత్ షా సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారంటూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. దేశంలో బిజెపి అడ్డదారుల్లో అధికారంలోకి రావడానికి ఈసీ ద్వారా తమకు కావలసినచోట దొంగ ఓట్లు చేర్చుకోవడం, ఓట్లు తొలగించటం చేస్తున్నారని ఆరోపించారు. ఆధార్, ఓటర్ గుర్తింపు కార్డులు ఈ దేశపౌరులుగా నిర్ధారించిన తర్వాతనే ఇచ్చి, ఎన్నికల ముందు మరోసారి పూర్వికుల వివరాలతో ఆధారాలు చూపాలని కోరడం ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడటమేనని అన్నారు. గత మహారాష్ట్ర ఎన్నికల్లో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు చేర్చిన విధానాన్ని ఆధారాలతో బయటం పెట్టడం వంటివి చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నుల్లో ఈసీ భవిష్యత్తులో అన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పేరుతో పెద్ద ఎత్తున ఓట్లు తొలగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె అశ్విరాథం, కె రమేష్, డి శ్రీనివాస్, డి అగస్టిన్, వై నవీన్, యు రామకృష్ణ పాల్గొన్నారు.

రేపల్లెలో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు



సిఎం సహాయనిధి అందజేస్తున్న టిడిపి నాయకులు

## పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసా

**ప్రజాశక్తి - మార్టూరు రూరల్**

పేదల అత్యవసర వైద్యానికి సిఎంఆర్ఎఫ్ భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫార్సు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలతో అత్యవసర చికిత్స అందించాలానే లక్ష్యంతో సిఎంఆర్ఎఫ్ (ఎల్ఒసిలు) లెటర్ ఆఫ్ క్రెడిట్ సిఎం చంద్రబాబు ఆదేశాలతో అందజేస్తున్నట్లు తెలిపారు. పర్చూరు మండలం గోరంట్లవారిపాలెంకు చెందిన తొండెపు పార్వతమ్మ, యద్దనపూడి మండలం జాగర్లమూడికి చెందిన మొరస తిరుపతి రాయుడు బైపాస్ సర్జరీ నిమిత్తం, మార్టూరు మండలం డేగరమూడికి చెందిన చిన్నారి గాయత్రి దాసరి అత్యవసర వైద్య నిమిత్తం మంజూరైన రూ.6లక్షల విలువైన ఎల్ఓసిలు గోరంట్లవారిపాలెం నాయకులు శీను, శ్రీనివాసరావు, నేహేమియా, అన్వేష్, శ్రీనివాసరావు, కార్యాలయ ప్రతినిధులు కొమ్మినేని వెంకట్, అఖిల్ అందజేశారు.

ఎంఇఒ బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీనివాసరావు

## ఎంఇఒగా శ్రీనివాసరావు

**ప్రజాశక్తి - అద్దంకి**

మండలంలోని చక్రాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌శ్రీం కెవి శ్రీనివాసరావును ఎంఇఒ2గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు అందించింది. పట్టణంలోని విద్యా వనరుల కేంద్రంలో చీరాల డిప్యూటి డిఇఒ డి గంగాధరరావు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన బి సుధాకరరావు ఉద్యోగ విరమణ చేయగా ఆ ఖాళీని శ్రీనివాసరావుచే భర్తీ చేశారు. ఇప్పటి వరకు ఇంకొల్లు ఎంఇఒ అదనపు బాధ్యతలు స్వీకరించిన ఎ శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సోమేపల్లి హనుమంతరావు, చంద్రశేఖర్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న శ్రీనివాసరావు

## ముందస్తు చర్యలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

మారిన వాతావరణం పరిస్థితుల కారణంగా మురుగు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో విషజ్వరాలు సోకే అవకాశం ఉందని, ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహనా కల్పించాలని డిఆర్‌డిఎ పిడి, మండల ప్రతేకాధికారి శ్రీనివాసరావు సూచించారు. భట్టిప్రోలు, వెల్లటూరు వైద్యాధికారులు, సిబ్బందితో కలసి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఆశా కార్యకర్తల ద్వారా ఇంటింటికీ తిరిగి నిల్వ నీరు ఉన్న ప్రదేశాల్లో వాటిని తొలగింప చేశారు. దోమల లార్వా ఉన్న ప్రాంతంలో ఎబిట్ మందు చల్లించారు. దోమల లార్వాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ అశ్రద్ధ చూపకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో భట్టిప్రోలు వైద్యురాలు డాక్టర్ మోహసీనా తాజ్, వెల్లటూరు వైద్యులు డాక్టర్ పవన్ చైతన్య, తహశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎంపిడిఒ ఎస్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి నాయక్ పాల్గొన్నారు.

## స్మార్ట్‌మీటర్లు రద్దు చేయాలని వినతి

**ప్రజాశక్తి - అమృతలూరు**

ప్రజలపై భారాలు పెంచే స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి అగస్టీన్ డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ ఎల్ఐ ఎం రమేష్ బాబుకు స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అగస్టీన్ మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, బిగిస్తే పగులగొట్టాలని చెప్పిన లోకేష్ అధికారంలోకి వచ్చాక స్మార్ట్ మీటర్లు బిగించటం అంటే ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా బాదుడే బాదుడు అంటూ ఆందోళనలు చేసి, తాము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని, తగ్గిస్తా మని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.15,485 కోట్ల భారం ప్రజలపై మోపారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి ఆదాని కార్పొరేట్ కంపెనీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వడ మేనని అన్నారు. ఈపాటికే కరెంట్ బిల్లులు చెల్లించ లేక ప్రజలు అల్లాడి పోతున్నా రని అన్నారు. ట్రూ అప్ చార్జీలు భారం రద్దు చేయాలని, ఆదాని ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించటం ఆపాలని, పెట్టిన మీటర్లు తొలగించాలని, ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వి అమృతరావు, చావలి రమేష్, పులివర్తి రాజు, కె శాంసన్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

## 17న జెవివి బాపట్ల జిల్లా మహాసభలు

**ప్రజాశక్తి - బాపట్ల**

జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు ఈనెల 17న బాపట్లలో నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై భాస్కరరావు, టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం జరిగిన జెవివి సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడారు. మండల స్థాయి వరకు జెవివి విస్తరణకు కృషి చేయాలని అన్నారు. శాస్త్రీయ విజ్ఞానం దిశగా ప్రజలను చైతన్యం చేసే దిశగా కృషి జరగాలని అన్నారు. 17న జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జడా వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, జెవివి నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు భాస్కరరావు

మాట్లాడుతున్న కమిషనర్ కె సాంబశివరావు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ప్రజాశక్తి - రేపల్లె**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ కమిషనర్ కె సాంబశివరావు పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే'గా పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఇళ్ళను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో పరిసర ప్రాంతాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇళ్ల వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని అన్నారు. పనికిరాని వస్తువుల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. నిల్వ నీటిలో ఉంటే దోమలు కుడితే డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. పట్టణంలో నీరు నిల్వ ఉన్న ఖాళీ స్థలాల్లో దోమల నివారణ కొరకు 'ఆయిల్ బాల్స్' వేయటం, మురుగు కాల్వల్లో యాంటీ లార్వ ఆయిల్స్ స్ప్రే చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుత వాతావరణ మార్పుల దృష్ట్యా ప్రజలు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తినవద్దని, వేడి పదార్థాలనే తీసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించినప్పుడే సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని చెప్పారు. ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే డాక్టరును సంప్రదించాలని చెప్పారు. నిర్లక్ష్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటరి సెక్రటరీలు ఎం సురేంద్ర, వి పవన్ కుమార్ పాల్గొన్నారు.

# రూ. 26 లక్షల నగదు స్వాహా

## డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల నుంచి

- విఓఎ చేతి వాటం
- ఘటనపై డిఆర్‌డిఎ పీడీ విచారణ

**ప్రజాశక్తి- టంగుటూరు**

జరుగుమల్లి మండలం దావగూడూరు గ్రామంలో గతంలో పని చేసిన వెలుగు ఎపిఎం, సిసిల నిర్లక్ష్యంగా కారణంగా 120 కుటుంబాలు వెలుగు విఓఎ చేతి లో మోసపోయి లబోదిబో మంటున్నారు. ఒకటి, రెండు కాదు ఏకంగా రూ. 26,17,834 నగదును విఓఎ స్వాహా చేశారు. తమకు తెలియ కుండా, గ్రూపు నగదు కట్టకుండా స్వాహా చేసినట్లు వారు వాపోతున్నారు. ఈ విషయం గురించి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామికి విన్నవించుకున్నారు. అనంతరం జరుగుమల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

దావగూడూరు గ్రామంలో వెలుగు విఓఎగా పోట్లూరు పద్మ గత ఎనిమిది సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తోంది. డ్వాక్రా గ్రూపు మహిళలు 2022 నుంచి 2024 వరకూ బ్యాంకులో జమచేసేందుకు విఓఎ చేతికి నగదు ఇచ్చారు.ఆమె దొంగ వేలిముద్రలు, దొంగ సంతకాలు, దొంగ తీర్మానాలతో ఆ నగదును కాజేసినట్లు పలువురు మహిళలు స్త్రీనిధి, వెలుగు డిఆర్‌డిఎ పీడీ టి. నారాయణ ఎదుట వాపోయారు. 12 గ్రూపులను చెందిన 120 మహిళలను శుక్రవారం పీడీ విచారించారు. పీడీ ఎదుట బాధితులు తమ ఆవేదన వెలిబుచ్చారు. స్త్రీనిధి నగదు తమకు తెలియకుండా తీసుకున్నట్లు 30 మంది పొదుపు మహిళలు పీడీకి ఫిర్యాదు చేశారు. తీసుకున్న రుణం చెల్లించాలని బ్యాంకు నుంచి నోటీసులు వస్తే గాని తమకు అసలు విషయం గురించి తెలిసినట్లు తెలిపారు. స్వాహా చేసిన నగదు ఎలా చెల్లిస్తావని పీడీ విఓఎ పోట్లూరి పద్మావతిను ప్రశ్నించారు. రెండు నెలలో రూ.10 లక్షలు చెల్లిస్తానని, మిగతా నగదు విడతల వారీగా చెల్లిస్తానని పద్మావతి తెలిపారు. అందుకు డ్వాక్రా మహిళలు అంగీకరించలేదు.తమను మోసం కాజేసిన నగదు ఎక్కడ ఉందో తెలిపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఐబి డి. రజనీకాంత్, ఫైనాన్స్ డిపిఎం ఎ.కృపారావు.హెచ్ఆర్ ఎపిఎమ్.ఐబి డి.ఆదిశేషయ్య, జరుగుమల్లి ఎపిఎం డి. జయరాజ్, దావగూడూరు మాజీ సర్పంచి చదలవాడ బ్రహ్మేంద్ర బాధిత మహిళలు, గ్రాస్తులు పాల్గొన్నారు.

విఓఎను విచారిస్తున్న డిఆర్‌డిఎ పీడీ నారాయణ

## ఉపకార వేతనాలకు రెన్యువల్ చేయించుకోవాలి

**ప్రజాశక్తి - ఒంగోలు సిటీ** : సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలు పొందేందుకు ఎస్‌సి,ఎస్‌టి, బీసీ, ఈబీసీ మరియు మైనారిటీ విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మానాయక్ తెలిపారు. దరఖాస్తులను జ్ఞానభూమి వెబ్‌సైట్ ద్వారా పంపాలన్నారు. డిగ్రీ నుంచి పిజీ వరకూ టెక్నికల్, నాన్ టెక్నికల్ కోర్సులలో చదువుచున్న విద్యార్థులు తాము చదివే కళాశాలల ప్రిన్సిపల్ లాగిన్ ద్వారా రెన్యూవల్ దరఖాస్తులను నమోదు చేసుకోవాలన్నారు. రెన్యువల్ కు ఈ నెల 20 నమోదు చేసుకోవాలన్నారు. అన్ని కళాశాల యాజ మాన్యాలు విద్యార్థులకు ఈ సమాచారం తెలియజేసి, వారు తప్పనిసరిగా రెన్యూవల్ చేసుకొనేలా చూడాలన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాశక్తి - చీమకుర్తి** : సబ్‌స్టేషన్ మరియు విద్యుత్‌లైన్ మరమ్మతుల దష్ట్యా మండల పరిధిలోని పి. నాయుడు పాలెం, పాటిమీద పాలెం, బండ్లమూడి, పల్లమల్లి, టి. గుడిపాడు, వై.గుడిపాడు, మంచికలపాడు, గాడిదవారిపాలెం పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఎఇ చంద్రశేఖరరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ విషయాన్ని గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఎఇ కోరారు.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

## వల్లూరమ్మ దేవాలయం హుండీ ఆదాయం రూ.23,47,024

**ప్రజాశక్తి-టంగుటూరు**

టంగుటూరు మండలం వల్లూరు గ్రామంలోని శ్రీ వల్లూరమ్మ దేవాలయ హుండీ ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు సిహెచ్. వేణు గోపాలరావు ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. మొత్తం 133 రోజులకు గానూ రూ.23,47,024, 141 అమెరికన్ డాలర్లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. రమేష్‌బాబు తెలిపారు. హుండీ లెక్కింపులో టంగుటూరు పోలీసులు, స్థానిక కరూర్ వైశ్యా బ్యాంకు సిబ్బంది, సేవా సమితి సభ్యులు, దేవాలయ అర్చకులు పాల్గొన్నారు.

# 'క్విస్'లో అతిథి ఉపన్యాసం

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్సు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా క్విస్ కళాశాలలో చదివి, ఇప్పుడు ఉన్నతస్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు మొదటి ఏడాది విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. తమ అనుభవాలను పంచుకున్నారు. క్విస్ కళాశాలలో మెకానికల్ 2011 - 2015 బ్యాచ్ కు చెందిన ఎస్. జయంత్ బాబు ప్రస్తుతం సర్వీస్ నౌ అనే కంపెనీలో ఉన్నత స్థానంలో ఉన్నారు. జయంత్ తన అనుభవాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. ప్రస్తుతం అవకాశాలు ఎలా ఉన్నాయి? టెక్నాలజీలో వచ్చిన మార్పులు ఏంటి? తదితర విషయాలపై జయంత్ అవగాహన కల్పించారు. క్విస్‌లో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతోమంది ఉన్నతస్థానాల్లో ఉన్నారని, ఇక్కడి ఉపాధ్యాయులు, మేనేజ్మెంట్ సహకారంతోనే అది సాధ్యం అయ్యిందన్నారు. అప్పటికి ఇప్పటికి కళాశాలలో అద్భుతమైన మార్పులు వచ్చాయని, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాల్లో చాలా మార్పులు జరిగాయన్నారు. ఐడియా ల్యాబ్ లాంటివి విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థుల మధ్య కమ్యూనికేషన్ పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని జయంత్ బాబు తెలిపారు. క్విస్ ఇంజినీరింగ్ కళాశాల దేశంలో ఉత్తమ కళాశాలల్లో ఒకటిగా ఉండటం ఆనందంగా ఉందన్నారు. అలాంటి కళాశాలను ఎన్నుకున్నందుకు మొదటి ఏడాది విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ అవకాశం ఇచ్చిన విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రికి అభినందనలు తెలియజేశారు. అనంతరం జయంత్ బాబును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి. హనుమంతరావు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథి ఉపన్యాసం చేస్తున్న కళాశాల పూర్వ విద్యార్థులు

### బార్బర్ షాప్ లకు ఉచిత విద్యుత్ పట్ల

# నాయీ బ్రాహ్మణుల హర్షం

**ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్**

నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఒంగోలు టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్ గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులను ఆదుకున్న ఘనత సిఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు గతంలోనూ ఆదరణ పథకం ద్వారా నాయీ బ్రాహ్మణులను ఆదుకున్నారన్నారు. అనంతరం బార్బర్స్ షాపులకు 150 ఉచిత యూనిట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం మరో 50 యూనిట్లు కలిపి మొత్తం 200 యూనిట్లు కేటాయించి నాయీబ్రాహ్మణ ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్ నిడమానూరి రమేష్, పెళ్లూరి చిన్న వెంకటేశ్వర్లు, పిలుట్ల సుధాకర్ రావు, అన్నవరపు వెంకటరావు, కొణిజేటి రామకష్ణ ,గుంటూరు సారథి, నిడమానూరి యలమందరావు, బూసరపల్లి శ్రీను పాల్గొన్నారు.

సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## పొగాకు బేళ్లు తిరస్కరణ

**ప్రజాశక్తి -ఒంగోలు సిటీ**

పొగాకు వేలం కేంద్రాల్లో వివిధ సాకులు చూపి ప్రతి రోజూ 30 నుంచి 50 శాతం మేర నోబిడ్ చెబుతున్నారు. గురువారం 2536 బేళ్ల(36శాతం)ను తిరస్కరించారు. కిలో పొగాకు కనిష్ట ధర రూ. 140 పడిపోవడం విచారకరం. శుక్రవారం రీజియన్స్ పరిధిలో 7,349 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 4,813 బేళ్లను కొనుగోలు చేశారు. నల్ల రేగడి నేలల పరిధిలోని ఒంగోలు 1, 2, వెల్లంపల్లి, టంగుటూరు, కొండపి వేలం కేంద్రాల్లో 4145 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 2852 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1293 (31శాతం) బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు కనిష్ట ధర రూ.140, గరిష్ట ధర రూ.282, సరాసరి ధర రూ.218.34 పైసలు పలికింది. లైట్ సాయిల్ పరిధిలో పొదిలి, కనిగిరి,కందుకూరు 1,2 కలిగిరి,డిసి పల్లి కేంద్రాల్లో 3204 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 1961 బేళ్లఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 1243 (39 శాతం)బేళ్ల తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 281, కనిష్ట ధర రూ.140 , సరాసరి ధర రూ. 236.86 పైసలు పలికింది.

**టంగుటూరు**:టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని మల్లవరప్పాడు, శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాలకు చెందిన రైతులు 832 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో అందులో 628 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 204 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.281, అత్యల్ప ధర రూ.150, సరాసరి ధర రూ.220-49 పైసలు పలికింది. వేలంలో 21 కంపెనీల ప్రతి నిధులు పాల్గొన్నట్లు వేలం నిర్వహణాధికారి ఎ.శ్రీనివాసరావు తెలిపారు.

**కొండపి** : కొండపి పొగాకు వేలం కేంద్రానికి క్లస్టర్ పరిధిలోని కామేపల్లి, పచ్చవ గ్రామాలకు చెందిన రైతులు 1ం022 బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 842 బేళ్లు అమ్ముడు పోయ్యాయి. వివిధ కారణాల చేత 180 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ. 282, కనిష్ట ధర రూ 140, సరాసరి ధర రూ.228.68పైసలు పలికింది. వేలంలో 25 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నట్లు వేలం కేంద్ర ఇన్‌ఛార్జి అధికారి ఎం.సత్య శ్రీనివాస్ తెలిపారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-టంగుటూరు**

టంగుటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అంగాళ పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా వరలక్ష్మి వ్రత వేడుకలు శుక్రవారం నిర్వహించారు.టి. గౌతమ్‌చంద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టలక్ష్మి హోమం, రాజశ్యామల దేవి హోమం, పూర్ణాహుతి, మహా మంత్రపుష్పం శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం శ్రీ అంగాళ పరమేశ్వరి అమ్మవారికి విశేష హార తులు ఇచ్చారు. పూజా కార్యక్రమాలల్లో మహిళలు అధిక సంఖ్యలో వందలాదిగా పాల్గొన్నారు.

చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ప్రజాశక్తి- చీమకుర్తి

# రైతులు ఈ ఏడాదీ నష్టపోవాల్సిందేనా?

- కనగాల అప్పొయేట్‌లో పేరుకున్న గుర్రపుడెక్క
- తొలగింపు చర్యలు చేపట్టని అధికారులు
- వరద సమస్యను వెలుగులోకి తెచ్చిన 'ప్రజాశక్తి'
- అశోక్‌బాబు ఆందోళనతో కదిలిన యంత్రాంగం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

'దశాబ్ద కాలంగా ఆలన, పాలన లేని కనగాల అప్పొయేట్ మురుగు కాలువ సమస్య 'ప్రజాశక్తి' కథనంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నేతల్లో కదలిక తెచ్చింది. ఐదేళ్ల అధికారంలో ఉన్న వైసిపి పట్టించుకోలేదు. ఏడాదిగా అధికారంలో ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కాలువల పనులు చేస్తున్నప్పటికీ నియోజకవర్గంలో ఏడాది కాలం పాటు శాసన సభ్యులు ఆనందబాబు కనగాల అప్పొయేట్ కాలవను పట్టించు కోలేదు. అధిక వర్షాలకు వరదలొస్తే తీవ్రంగా నష్టపోతామన్న ఆందోళన రైతుల్లో కనిపించింది. రైతుల ఆవేదనను ప్రజాశక్తి కథనం ప్రచురించింది. కాలువలో పూడిక, గుర్రపుడెక్క తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. ఆ తర్వాత వైసిపి ఇన్‌ఛార్జి అశోక్‌బాబు ఆందోళనకు దిగారు. దీంతో రైతు సమస్యలకు పరిష్కారం దొరికినట్లైంది. రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.'

ఎన్నో ఏళ్లుగా కనగాల అప్పయెంట్ మురుగు కాలువ లోకి చెట్లు వాలిపోయి నీటి పారుదల లేక వర్షాకాలంలో వరదలకు పంట పొలాలు నీట మునిగి రైతులు నష్టపోతు న్నారు. ఈ ఏడాది కూడా పంట పొలాలు ముంపుకు గురై నష్టపోవాల్సిన పరిస్థితులు వస్తాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అద్దేపల్లి, చావలి రోడ్డు నుండి ప్రారం భమైన కనగాల అప్పయెంట్ మురుగు కాలువ చెరుకుపల్లి మండలం గూడవల్లి వద్ద గంగోలు మెయిన్ డ్రైన్‌లో కలు స్తుంది. మూడు కిలోమీటర్ల మేర విస్తరించిన కాలువలో భట్టిప్రోలు నుండి కనకాల సమీపం వరకు గుర్రపు డెక్కతో నిండిపోయింది. అక్కడ నుండి గూడవల్లి, గంగోలు వరకు కాలువలో పెద్ద, పెద్ద చెట్లు వాలిపోయి కాలువను పూర్తిగా మూసివేశాయి. ఈ చెట్లకు ఇప్పటికే గుర్రపు డెక్క చెట్లకు అడ్డు పేరుకుపోయింది. దీంతో నీటి ప్రవాహం తగ్గిపో యింది. గుర్రపు డెక్క తొలగించే పనులు చేపట్టి పూర్తి చేసిన ప్పటికీ కనగాల నుండి గూడవల్లి, గంగోలు మధ్యలోని పెద్ద చెట్లు కాలువలోకి వాలిన కారణంగా అధిక వర్షాలకు వచ్చే వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేదు. కాలువ సమీపంలోని వందల ఎకరాల పంట భూములు ప్రతి ఏటా ముంపుకు గురవుతున్నాయి.

అశోక్‌బాబును అరెస్టు చేస్తున్న పోలీసులు (ఫైల్ ఫోటో)

### అశోక్‌బాబు ఆందోళనతో కదిలిన యంత్రాంగం

ప్రస్తుతం వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు గుర్రపు డెక్క తొలగించా లని జల దీక్ష చేపట్టారు. అనం తరం అధికారుల్లో చలనం వచ్చింది. గుర్రపు డెక్క తొలగించే పనులు ప్రారంభిం చారు. ఆ తర్వాత ఏమి జరిగిందో తెలియదు కానీ రెండు రోజులు తర్వాత పనులు నిలిపే శారు. పనులు జరిగితే ఆ ప్రతిష్ట అశోక్ బాబుకు దక్కుతుందనే దృక్పథంతో అధికార పార్టీ నేతలు పనులు అడ్డుకు న్నారని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు. పనులు ఆపడంతో అశోక్ బాబు ఆందో ళన రేపల్లెలోని డిఇ కార్యా లయం వద్ద చేపట్టారు. పోలీసు లు ఆయనను అరెస్టు చేసి రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ కూడా దీక్ష కొనసాగించడంతో రేపల్లె డిఎస్‌పి చొరవతో పనులు కొనసాగిస్తామని డ్రైనేజ్ అధికారులు హామీ ఇవ్వడంతో దీక్ష విరమించారు.

### రైతు సమస్యలను వెలుగులోకి తెచ్చిన 'ప్రజాశక్తి'

కనగాల అప్పొయేట్‌లో గుర్రపుడెక్క పేరుకపోయి నీటి ప్రవాహానికి అడ్డుపడి ప్రతిఏటా పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్న సమస్యను 'ప్రజాశక్తి' వెలుగులోకి తెచ్చింది. అశోక్‌బాబు ఆందోళన కన్నా కొద్దిరోజులు ముందే 'ప్రజాశక్తి' రైతుల సమస్యలపై 'మురుగు కాల్వలు బాగుపడేదెప్పుడు' అన్న శీర్షికతో గత జులైనెల 7న కథనం ప్రచురించింది. వైఎస్‌ఆర్‌సిపి జగన్మో హనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ఐదేళ్లలో నియోజకవర్గ ఎంఎల్‌ఎగా ఉన్న అప్పటి మంత్రి మేరుగ నాగార్జున ఒక్క సారికూడా కాలువ వైపు కన్నెత్తి చూడలేదు. అప్పట్లో వరద ల సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తు తం కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి కాల్వ లు, మురుగు నీటి కాల్వలు పూడిక పనులు చేయిస్తుం డటంతో రైతులు ఆశలు రేకెత్తాయి. అదే రైతుల ఆకాంక్షను ప్రజాశక్తి కథనం ప్రచురించింది. ఆ తర్వాత కాల్వలో గుర్రపుడెక్క తొలగించాలని ఆందోళన చేపట్టిన అశోక్

మురుగు కాలువలు బాగుపడేదెప్పుడు?

గత జులై 7న 'ప్రజాశక్తి' ప్రచురించిన కథనం (ఫైల్)

బాబును వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలువను పట్టిం చుకోలేదని ప్రజాశక్తి ప్రశ్నించింది. ప్రజాశక్తి ప్రశ్నకు ఆయన స్పందిస్తూ అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు ఈ సమస్యపై మాట్లాడలేదని, ప్రస్తుతం తాము ప్రతిపక్షంగా రైతు సమస్యలపై ప్రశ్నిస్తున్నామని చెప్పారు.

### రైతుల్లో చైతన్యం లేకనే అభివృద్ధికి దూరం

కనగాల, గూడవల్లి గ్రామాల మధ్య మురుగు కాలువలో ఎన్నో ఏళ్ల క్రితం నుండే పెద్ద చెట్లు విరిగిపడి, వాలిపోయి కాలువకు అడ్డుపడ్డా రైతులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లే చైతన్యం చూపించలేదు. భట్టిప్రోలు నుండి గుర్రపు డెక్క తొలగించినప్పటికీ ఈ ప్రాంతంలోని చెట్లను తొలగించకపోతే అధిక వర్షాలకు వచ్చే నీరు బయటికి వెళ్లే మార్గం లేదు. పొలాలు ముంపుకు గురికాక తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. గంగోలు కాలువ వరకు నీటిలో అడ్డుపడిన చెట్లను తొలగిస్తేనే రైతులకు పంటలు దక్కుతాయని చెబుతున్నారు.

### రాజకీయాలకు అతీతంగా రైతు సమస్యగానే చూడాలి

కాలువ పనులు చేస్తే రాజకీయంగా ఎవరు లబ్ధిపొందుతారనే కోణంలో కాకుండా రైతులు అందరికీ మేలు జరుగుతుందనే దృక్పథంతో కాలువలో నీటి పారుదలకు అనుకూలంగా గుర్రపుడెక్క, చెట్లు తొలగించాల్సి ఉంది.

చెట్లకు అడ్డుపడ్డ గుర్రపు డెక్కతో పూడిపోయిన కాలువ

జాన్సన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## 'జాన్సన్ రచనలు'.. సాహితీ లోకంలో ప్రభంజనం

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగు నాటక రంగంలో మెదుకూరి జాన్సన్ రచనలు సాహితీ లోకంలో సరికొత్త ప్రభంజనాన్ని సృష్టించాయని సాహితి భారతీ అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. మెదుకూరి జాన్సన్ 89వ జయంతి సందర్భంగా సాహితీ భారతీ ఆధ్వర్యంలో పట్టణంలోని జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో జాన్సన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నరసింహ వర్మ మాట్లాడుతూ 1978 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో సినీ నటులు, దర్శకులు కోన ప్రభాకరరావు ఒకవైపు, సినీ నిర్మాత ముప్పలనేని శేషగిరిరావు మరోవైపు, సినీ రచయిత మెదుకూరి జాన్సన్ ఇంకో వైపు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేశారని గుర్తు చేశారు. రాజకీయాల్లో సినీ రంగ ప్రాముఖ్యత తెలియజేశారని అన్నారు. ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ 'పాడి పంటలు' చిత్రంలో నాగలితో నమస్కరించి పొరాలతో ప్రణమిల్లి గుండె గుప్పెట చల్లితే ప్రాణం పంటగా ప్రసవించే భూమాతపై రాసిన చిత్ర గీతం ఎన్నో అవార్డులు అందుకుందన్నారు. మరో ప్రపంచం, దేశోద్ధారకుడు, మానవుడు దానవుడు, సోగ్గాడు, ఇంద్రధనస్సు వంటి చిత్రాలకు జాన్సన్ సంభాషణలు, గీత రచనలు చేశారని అన్నారు. 'కదిలింది కరుణరథం' అనే పాట అజరామరంగా నిలిచిపోయిందని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ జాన్సన్ నటనాలయం, దేవాలయం, హృదయాలయం, వంటి నాటకాలు రచించారని అన్నారు. కార్యక్రమంలో కీర్తి వెంకటేష్, మద్రి మాల్యాద్రిరావు, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, దగ్గుమల్లి శామ్యూల్, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె కాళిదాసు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న అనగాని శివప్రసాద్

## రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - నగరం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని జ్వర బాధితులను మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివ ప్రసాద్ శుక్రవారం పరామర్శించారు. మండలంలో అధిక జ్వరాలు, డెంగ్యూ కేసులు నమోదు కావడంతో ఆరోగ్య శాఖకు కావాల్సిన సదుపాయాలు, మందులు వెంటనే అందుబాటులోకి తెప్పించుకోవాలని వైద్యుల సిబ్బందికి సూచించారు. జ్వరంతో చికిత్స పొందుతున్న 45 మంది రోగులకు బ్రెడ్, పళ్లు పంపిణీ చేశారు. డాక్టర్లు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని అన్నారు. త్వరగా రికవరి అవుతారని బాధితులకు ధైర్యంగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వేడిగా ఉందని రోగులు తెలుపగా వెంటనే జంబో కూలర్లు ఏర్పాటు చేయడానికి చర్యలు ప్రారంభించారు. వాతావరణం మారినందున సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య అధికారిని డాక్టర్ ఎం రత్నకుమారి, తెలుగుదేశం మండల మాజీ అధ్యక్షులు చింతల సుబ్బారావు, మాజీ ఎంపిపి వీరయ్య, తెలుగుదేశం నాయకులు ఆళ్ల పూర్ణచంద్రరావు, చెన్నకేశవులు, గుడార వెంకయ్య, చింతారావు, వాకా శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శు క్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడారు. బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లో ప్రజల ద్వారా వచ్చే సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి మండలంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఒకసారి అర్జీ ఇచ్చిన ప్రజలు తిరిగి దాని పరిష్కారం కోసం బాపట్లకు తిరగకుండా ఆయా మండలాల్లోనే పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని అన్నారు. సంబంధిత అధికారులను సంప్రదించి ఒకసారి ఇచ్చిన అర్జీ తిరిగి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

**చీరాల :** నియోజకవర్గంలో ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని, తక్షణమే పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో శాసన సభ్యులు కొండయ్య ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారని మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అన్నారు. ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో హాజరై ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి సమస్యను వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేయటమే కార్యక్రమ ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో 170 దరఖాస్తులు అందాయి. వాటిలో 45 దరఖాస్తులు పెన్షన్ కోసం వచ్చినవి కాగా 110 దరఖాస్తులు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇతర సమస్య లపై 15 అర్జీలు అందాయని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే టిడిపి కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తామని చెప్పారు. నియోజకవర్గం అభివృద్ధికి ఎంఎల్‌ఎ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, జంగిలి రాములు, కారంపూడి పద్మిని పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న చైర్మన్ మించాల సాంబశివరావు

పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ శ్రీనివాసరావు

## పారిశుద్ధ్యం సక్రమంగా లేకుంటే చర్యలు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని 27 పంచాయితీల్లో పారిశుద్ధ్య పరిస్థితులను ఎంపిడిఒ బొర్రా శ్రీనివాసరావు శుక్రవారం పర్యవేక్షించారు. జ్వరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో అధికారులు, గ్రామ ప్రజలు ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. డంపింగ్ యార్డు నిర్వహణ సరిగా లేకపోవడంతో సంబంధిత అధికారులపై ఎంపిడిఒ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే డంపింగ్ యార్డు శుభ్రపరచి, తడి చెత్త, పొడి చెత్త వేరుచేసే విధంగా సక్రమంగా నిర్వహణ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వాహణ అధికారి తిమ్మనాయుడు తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఈనెల 27లోపు దేవస్థానం కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# డెంగీపై అవగాహన కలిగి ఉండాలి

బాధితులతో మాట్లాడుతున్న ఆర్డీఓ కె చంద్రశేఖర్ నాయుడు

**ప్రజాశక్తి - వేటపాలెం**

డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని చీరాల ఆర్డిఓ కె చంద్రశేఖర్ నాయుడు సూచించారు. మండలంలోని పందిళ్ళపల్లి గ్రామాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. గ్రామంలో డెంగ్యూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోకపేట, స్టేజి సెంటర్, పందిళ్ళమ్మ ఆర్చి ప్రాంతాల్లో గడచిన నాలుగు రోజుల్లో మూడు డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. స్టేజి సెంటర్ వద్ద ఐదేళ్ల చిన్నారికి డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఆ కుటుంబ సభ్యులు ఇంటి వద్ద ఆర్ఎంపి వైద్యునితో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకొని తక్షణమే చిన్నారని మెరుగైన వైద్యం కోసం హాస్పటల్‌కు తరలించాలని సూచించారు. సాఫ్ట్వేర్ ఉద్యోగి వర్క్ ఫ్రమ్ హెూంలో ఉండగా జ్వరం లక్షణాలతో మూడు రోజుల క్రితం చీరాల్లోని ఓ ప్రైవేటు వైద్యశాల్లో చికిత్స పొందారు. డెంగ్యూ నిర్ధారణైన తర్వాత స్థానిక అధికారులకు సమాచారం అందించారు. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. డెంగ్యూ కేసులు పెరగకుండా అధికారులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాపిడ్ టెస్టుల నిర్వహణకు సన్నద్ధం అయ్యారు. డెంగ్యూ కేసు నమోదైన పరిసరాల్లో దోమల లార్వా నిర్మూలనకు పంచాయతీ ఆధ్వర్యంలో స్ప్రేయింగ్ నిర్వహించారు. మురుగు నీరు, వర్షం నీరు నిల్వ లేకుండా చేశారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సమిష్టి కృషితో డెంగ్యూ, సీజనల్ వ్యాధులైన ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలని చెప్పారు. విధుల్లో ఎవరైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి జయ కుమార్, తహశీల్దారు కె గోపికృష్ణ, ఎంపిడిఓ ఎం రాజేష్ బాబు, డిప్యూటీ ఎంపిడిఓ అన్నం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ఎన్ఆర్‌విపి చక్రవర్తి, టి మాల్యాద్రిరావు, బి సురేంద్ర పాల్గొన్నారు.

**రేపల్లె :** డెంగ్యూ జ్వరంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పొందుతున్న జ్వరపీడితులను తహశీల్దారు ఎం శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఒకరు, పేటేరులో ఒక్కరు, నిజాంపట్నం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి ఒక్కరు, కృష్ణా జిల్లా అవనిగడ్డకు చెందిన ఇద్దరు ప్రభుత్వ వైద్యశాల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. డెంగ్యూ కేసులు వచ్చిన గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ఫీవర్ సర్వేను దగ్గరుండి అధికారులు చేయాలని సూచించారు. మరుగు నీరు, వర్షం నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఇళ్లలో మురుగు నీరు బయటకు వెళ్లే మార్గాలు పరిశీలించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్యం అందిస్తున్న తీరు స్వయంగా తెలుసుకున్నారు. మీరంతా పరిశుభ్రంగా ఉంటూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని సూచించారు. డెంగ్యూ కేసులు నమోదైన చోట యుద్ధ ప్రాతిపదికన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ర్యాపిడ్ కిట్లతో పరీక్షలు చేయాలని అన్నారు. పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జ్వరంతో బాధపడుతున్న రోగులందరికీ మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతం నుండి పూర్తిస్థాయిలో దోమల ఉత్పత్తి అరికట్టడం, లార్వా నిర్మూలన, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జ్వరాలు తగ్గేవరకు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. నిర్లక్ష్యం వహించిన ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అపోహలు తొలగేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ రాంబాబు పాల్గొన్నారు.

**నగరం :** మండలంలోని ఈదుపల్లెలో విష జ్వరాల ప్రభావంతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ తెలిపారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి పారిశుద్య పరిస్థితులను ఆమె శుక్రవారం పరిశీలించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు ఉండకుండా చూడాలని చెప్పారు. డ్రైనేజీల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల వ్యాప్తి జరుగుతుందని తెలిపారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు వస్తాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టూ పరిసరాలు పరిశుభ్రం చేసుకోవాలని చెప్పారు. నీటి నిలువ లేకుండా ఉండాలని అన్నారు. ఖాళీ కొబ్బరి బొండాలు దూరంగా ఉంచాలని తెలిపారు. గ్రామంలోని మురుగునీటి కుంటలో దోమల లార్వా నిర్మూలనకు శానిటేషన్ సిబ్బంది చేత బ్లీచింగ్, ఆయిల్ బాల్స్, స్ప్రే చేయించారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో తిరిగి ఎక్కడైనా జ్వరాలు, ఫీవర్ సర్వే నిర్వహించి ఎప్పటికప్పుడు పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు.

జ్వర పీడితులను పరామర్శిస్తున్న తహశీల్దారు శ్రీనివాసరావు

గ్రామంలో పరిశీలిస్తున్న డిఎం అండ్ హెచ్ఓ విజయమ్మ

## రైలు ప్రయాణికుల అవస్థలు తీరేదెప్పుడు?

- ప్లాట్ ఫాం బయట నిలిచిన భోగీలు
- దిగటానికి అవస్థలు పడుతున్న ప్రయాణికులు
- బోగీలకు తగ్గట్లు ప్లాట్‌ఫాం పొడిగించాలి

బోగీల్లో నుండి దిగేందుకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

**ప్రజాశక్తి - బట్టిప్రోలు**

రేపల్లె నుండి సికింద్రాబాద్ వరకు వెళ్లే రైలు బండి 21 బోగీలు కలిగి ఉంటుంది. భట్టిప్రోలులోని రైల్వే స్టేషన్లో ప్లాట్‌ఫారం సరిపోక నాలుగు రైలు భోగీలు ప్లాట్‌ఫారం దాటి నిలుస్తున్నాయి. దీంతో ఆయా బోగీల్లోని ప్రయాణికులు దిగటానికి ఇబ్బందులు పడుతున్నారు. రైలు ప్రయాణికుల సమస్యలను బాపట్ల ఎంపి ద్వారా రైల్వే శాఖ దృష్టికి తీసుకువెళ్లి ప్లాట్‌ఫారం పొడవు పెంచాలని స్థానిక టిడిపి నాయకులు శాసన సభ్యులు నక్కా ఆనందబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ రైలు బండికి ఇంజన్ వెనుక నాలుగు సాధారణ బోగీలు, గార్డుకు ముందు భాగంలో నాలుగు సాధారణ బోగీలు ఉంటున్నాయని, ఈ భోగీల్లో అధిక శాతం రిజర్వేషన్ లేని పేదలు మాత్రమే ప్రయాణిస్తూ ఉంటారని తెలిపారు. రాత్రి సమయంలో ప్లాట్‌ఫారం దూరంగా ఉన్న నాలుగు భోగీల నుండి దిగి రావటానికి రాత్రి సమయంలో పట్టాల వెంబడి నడిచే ప్రయాణికులు పాములు, జెరులతో ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వెల్లటూరు రోడ్డులోని రైల్వే గేటు నుండి స్టేషన్‌కు రాకపోకలు కొనసాగించడానికి ఉన్న ప్రధాన రహదారి పూర్తిగా పల్లపు ప్రాంతంగా మారింది. వర్షా కాలంలో నీరు నిలబడి ప్రయాణికులు వెళ్లడానికి తీవ్ర ఆటంకంగా మారుతుందని తెలిపారు. రైల్వే స్టేషన్ నుండి గ్రామంలోనికి వెళ్ళటానికి వెల్లటూరు కాలువపై ఉన్న కాలినడక వంతేన వద్దకు ఉన్న సిసి రహదారి కూడా దెబ్బతిందని తెలిపారు. దానిని కూడా అభివృద్ధి చేయాలని టిడిపి అధ్యక్షులు వాకా ఆనంద శేషుబాబు, ఉపాధ్యక్షులు నూతక్కి దినకరబాబు, గొట్టుముక్కల లెనిన్, నీటి సంఘం అధ్యక్షులు వైకరణ శ్రీనివాసరావు, జడ్పిటిసి తిరివీధుల ఉదయభాస్కరీ, భట్టిప్రోలు పిఎసిఎస్ చైర్మన్ పర్చూరు రమేష్, బట్టు మల్లికార్జునరావు, పుణ్య శ్రీనివాసరావు, కనపర్తి సుందరావు కోరారు.

## వ్యవసాయ కనెక్షన్ల సమస్యకు పరిష్కారం

**ప్రజాశక్తి - సంతమాగులూరు**

మోటారు ఆన్ చేస్తున్న విద్యుత్ అధికారులు

మండలంలోని మిన్నేకల్లు గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం ఏడేళ్లుగా ఎదురు చూస్తున్నామని, నాలుగు నెలల క్రితం గ్రామానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు రైతులు తెలిపారు. స్పందించిన మంత్రి వంద రోజుల్లోనే రైతులకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. గ్రామానికి చెందిన 25 మంది రైతులు తంగేడుమల్లి మేజర్ కాలువ చివరి ఆయకట్టు భూములు 80 ఎకరాలకు సాగునీరందక బోర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఆ బోర్లకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తులు చేసి ఏడేళ్లుగా ఎదురు చూశారు. గత ప్రభుత్వంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు కాలేదు. ఏడేళ్లుగా బోర్లలోని నీటిని ఆయిల్ ఇంజన్లు, ట్రాక్టర్ విద్యుత్ జనరేటర్లతో తోడి పైర్లు కాపాడుకున్నారు. ఈ విధానం వల్ల ఎకరాకు రూ.50వేల నుండి రూ.60 వేల వరకు ఖర్చు అదనంగా వచ్చిందని మంత్రి ఎదుట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ అధికారులు అంచనాలు వేయాలని ఆదేశించారు. 2.5 కిలోమీటర్ల నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని, ఏడు విద్యుత్ ట్రాన్స్ పారాలు ప్రత్యేక అవసరమని, అందుకు రూ.30 లక్షలు ఖర్చ అవుతుందని అధికారులు అంచనా వేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17మంది రైతులు దరఖాస్తు చేసుకోగా ఆ రైతులకు ప్రభుత్వం ఇంత వెచ్చించే అవకాశం లేదని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చించి ఆమోదింప చేశారు. ప్రతి రైతు కేవలం తన వాటాగా రూ.6,200 డిడి తీసుకుని విద్యుత్ శాఖకు చెల్లించారు. దీంతో వందరోజుల్లో విద్యుత్తు లైన్ల ఏర్పాటు, ట్రాన్స్ పారంలు అమర్చడం పూర్తి చేశారు. వ్యవసాయ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో డిఇ మస్తానరావు, ఎఈ దీపక్‌రెడ్డి రైతుల సమక్షంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ శుక్రవారం ట్రైల్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో తమ జీవితాలకు వెలుగులు నింపారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వసంత వేణుబాబు, రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబు హామీల కరపత్రం చూపిస్తున్న వైసీపీ నాయకులు

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

మండలంలోని పెద్దపులివరు సచివాలయం పరిధిలోనీ జిలుగువారిపాలెంలో వైసిపి గ్రామ కన్వీనర్ బేతాళ వరకుమార్ అధ్యక్షతన 'బాబు షఉరీటి, మోసం గ్యారెంటీ' నినాదంతో కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి డివి లలిత కుమారి మాట్లాడుతూ వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తున్నాడనే అంశాన్ని ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు. వైసిపి ఇన్‌ఛార్జి వరికుటి అశోక్ బాబు పిలుపు మేరకు ఎన్నికల హామీలు కరపత్ర రూపంలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లేశ్వరరావు, కె గోపి, పాండు, ప్రసాదు, కిషోర్, శ్రీనివాసరావు, బాబురావు పాల్గొన్నారు.

విరాళం అందజేస్తున్న దాతలు

## దేవాలయానికి రూ.లక్ష విరాళం

**ప్రజాశక్తి - అద్దంకి**

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి రాతి ముఖ మండప నిర్మాణానికి పట్టణంలో నివాసం ఉంటున్న పంగులూరు మండలం ఆరికట్లవారిపాలెం గ్రామానికి చెందిన మాగులూరి దశరథ రామాంజనేయులు, లక్ష్మీ దంపతులు దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి మదమంచి తిమ్మనాయుడుకు రూ.1,0 1,116 చెక్కును అందించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, మాగులూరి గోపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ లోడు క్రమబద్ధీకరణ

**ప్రజాశక్తి - అద్దంకి**

అద్దంకి డివిజన్ పరిధిలో 2025 మార్చి 1 నుండి 2025 జూన్ 31 వరకు విద్యుత్ వినియోగదారులు 2982 సర్వీసులకు అదనపు లోడును క్రమబద్ధీకరించుకున్నారని డిఇఇ నల్లూరి మస్తానరావు తెలిపారు. దీనికి రూ.90 లక్షలు డివిజన్‌కు ఆదాయం సమకూరిందని అన్నారు. ఆగస్టు నుండి డిసెంబర్ 31 వరకు అదనపు లోడును 50శాతం రాయితీతో క్రమబద్ధీకరించుకోవడానికి రాయితీని పొడిగించినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు 50శాతం రాయితీతో మీ విద్యుత్ అదనపు లోడును అవసరమైన వినియోగదారులు క్రమబద్ధీకరించుకోవాలని అన్నారు. ఇళ్లలో ఉన్న విద్యుత్తు వినియోగ వస్తువులకు సరిపడు విద్యుత్తులోడు డిపాజిట్ చెల్లించి ఉండాలని చెప్పారు. అలాంటి లోడు అనుమతి లేకుండా ఎక్కువ విద్యుత్తు వినియోగిస్తున్నట్లయితే అధికారుల తనిఖీల్లో గమనిస్తే అధిక మొత్తంలో పెనాల్టీలు వేస్తారని తెలిపారు. విద్యుత్తు వినియోగం ఉన్నవాళ్లు లోడు పెంచుకోవాలన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

మండలంలోని పెదపులివర్రు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ మరమత్తుల కారణంగా విద్యుత్తు నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఎఈ శాంతకుమారి తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని పెద్దపులివరు, గోరిగపూడి, ఓలేరు, తూర్పుపాలెం, పెదపాలెం, చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో విద్యుత్తు అంతరాయం ఉంటుందని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# వైద్య సిబ్బందికి మంత్రి అభినందనలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం గుర్రపడియ గ్రామానికి చెందిన సొంగా గౌతమికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు కొండపిలోని సిహెచ్‌సి (కమ్యూనిటీ హెల్త్ సెంటర్)కి తీసుకొచ్చారు. సాధారణ కాన్పు కష్టంగా మారింది. దీంతో వైద్యులు సిజేరియన్ డెలివరీ చేసి బిడ్డను బయటకు తీశారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారు.మహిళకు ఆపరేషన్ చేసిన వైద్య బందానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి గైనకాలజిస్ట్ డాక్టర్ కె.నాగమణి, డాక్టర్ గీత, డాక్టర్ నిఖిల్, డాక్టర్ వరుణ్ తేజ్, ఆసుపత్రి సిబ్బందిని మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొండపి ప్రభుత్వ ఆసుపత్రిలో మొదటిసారి సిజేరియన్ డెలివరీ చేయడం అభినందనీయమన్నారు. ఇది ఆసుపత్రిలో అందుతున్న నాణ్యమైన వైద్యసేవలకు నిదర్శమన్నారు. కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కావాల్సిన పరికరాలు ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

# మోదుకూరి జాన్సన్‌కు నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సినీ అభ్యుదయ రచయిత, అగ్నికవి మోదుకూరి జాన్సన్ 89వ జయంతి కలెక్టరేట్ ఎదుట ఉన్న మంచి పుస్తకం వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు జాన్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసిని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకరరావు మాట్లాడుతూ కుల ఆధిపత్యంతో నిండి ఉన్న సినీ రంగంలో జాన్సన్ అట్టడుగు వర్గాల నుంచి వచ్చి మంచి నాటకాలు, సినిమాలకు మాటలు, పాటలు రాసి అగ్నికవిగా ముద్ర వేసుకున్నట్లు తెలిపారు. సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్ రచయిత కత్తి కళ్యాణ్ మాట్లాడుడుతూ జాన్సన్ అంటరానితనం, ఆటుపోట్లను ఎదుర్కొని న్యాయవాదిగా మొదలై నాటకరంగంలో ప్రవేశించారని తెలిపారు. ఆయన నటించిన నటనాలయం నాటకం ఆంధ్ర రాష్ట్రంలో ఊపు తెచ్చినట్లు తెలిపారు. కరుణామయుడ సినిమా, మరో ప్రపంచం, దేవాలయం, హదయాలయం, సిలువ రథం వంటి నాటకాలు, పాడిపంటలు సహా వందకు పైగా హిట్ సినిమాలకు సంభాషణలు, పాటలు రాసి సామాజిక రుగ్మతలపై కఠినంగా విరుచుకు పడినట్లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ (రెడ్) జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రంగభూమి కళాకారుల సమాఖ్య నాయకుడు బాబు, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం, ఎఐపిఎస్‌సి జిల్లా అధ్యక్షుడు టి. వెంకట స్వామి, అభ్యుదయ రచయిత రెబ్బవరపు ఉదయ్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు జి.వీరభద్రాచారి, మాదిగ హక్కుల సంఘం నాయకుడు జంగ్రాజుపల్లి ఆంజనేయులు, కార్మిక నాయకుడు వీ. శివరావు, ఒపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఎఎల్. ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

# నూతన దంపతులకు జూపూడి ఆశీర్వాదం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం ఊళ్ళపాలెం గ్రామ మాజీ సర్పంచి ఆర్‌ఐటి లక్ష్మీనారాయణ కుమారుడు బాలకష్ణ, వెంకటశ్రీలత వివాహ వేడుకలు ఇటీవల నిర్వహించారు. అందులో భాగంగా వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసన మండలి మాజీ సభ్యులు జూపూడి ప్రభాకర్‌రావు శుక్రవారం ఊళ్లపాలెం వచ్చి నూతన దంపతులను ఆశీర్వదించారు. జూపూడి వెంట వెసిసి రాష్ట్ర నాయకుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, చొప్పర వెంకన్న, పులగుర కృష్ణయ్య, పాకనాటి సుబ్బారెడ్డి, చామల ఉదయ, శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న జూపూడి

# ఈ 'సారీ' కందిపప్పు లేనట్టేనా .!

- 6 నెలలుగా నిలిచిన సరఫరా
- ఎదురు చూస్తున్న కార్డుదారులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో రేషన్ కార్డుదారులకు కందిపప్పు అందే పరిస్థితి కనబడటం లేదు. కందిపప్పు కాంట్రాక్టులు కుదరకపోవడంతో గత ఆరు నెలలుగా కార్డుదారులకు సరఫరాను నిలిపివేశారు. దీంతో కార్డుదారులు కందిపప్పు కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలో 1392 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. 6, 61, 206 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ రేషన్ కార్డుదారులకు 661 మెట్రిక్ టన్నుల కందిపప్పు సరఫరా చేయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 11 నెలల కాలంలో కేవలం ఐదు నెలలు మాత్రమే కందిపప్పును అందించారు చివరిగా కార్డుదారులు ఫిబ్రవరి నెలలో కందిపప్పును తీసుకున్నారు గత ఆరు నెలలుగా కందిపప్పును అందించకపోవడంతో కార్డుదారులు ఇబ్బందులు పడుతున్నారు బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర భారీగా ఉండటంతో కొనుగోలు చేసేందుకు ఇష్టపడటం లేదు. తెల్ల రేషన్ కార్డుదారులకు కిలో కందిపప్పు రూ.72 రూపాయలకు అందజేస్తున్నారు. బహిరంగ మార్కెట్లో కిలో కందిపప్పు ధర 130- 150 రూపాయల ఉంది. చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా అవుతున్న కందిపప్పు ధర బహిరంగ మార్కెట్లో రెట్టింపు ఉంది.

### ఆరు నెలలుగా కందిపప్పు ఇవ్వడం లేదు

**కే.పద్మ, గహిణి, ఒంగోలు**

రేషన్ షాపుల నుంచి కందిపప్పు ఆరు నెలలుగా అందట్లేదు. బహిరంగ మార్కెట్లో ధర ఎక్కువ ఉండటంతో ఉండటంతో కొనుగోలు చేయలేక పోతున్నాం. ప్రభుత్వం కందిపప్పును వెంటనే సరఫరా చేయాలి.

### పెరుగుతున్న కందిపప్పు ధరలు

**ఎం నాగేశ్వరమ్మ గహిణి వెంకటేశ్వర కాలనీ**

కందిపప్పు ధరలు రోజురోజుకీ పెరుగు తున్నాయి. దీంతో కందిపప్పు వండుకునే పరిస్థితి లేదు. రేషన్ షాపుల నుంచి కందిపప్పు అందటం లేదు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకొని రేషన్ షాపుల ద్వారా కందిపప్పును సరఫరా చేయాలి.

### కందిపప్పు వచ్చిన వెంటనే పంపిణీ చేస్తాం

**ఎస్.పద్మశ్రీ, జిల్లా పౌరసరఫరాల అధికారి**

జిల్లాలో రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం నుంచి కందిపప్పు వచ్చిన వెంటనే కార్డుదారులకు పంపిణీ చేస్తాం. రాష్ట్ర ప్రభుత్వం కందిపప్పు కాంట్రాక్టులు ఖరారు కాకపోవడంతో సరఫరా నిలిచి వేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో కందిపప్పు సరఫరా చేసాం. తర్వాత నుంచి కందిపప్పు రాకపోవడంతో కార్డుదారులకు సరఫరా చేయలేకపోతున్నాం. ప్రభుత్వం నుంచి వచ్చిన వెంటనే కార్డుదారులకు పంపిణీ చేస్తాం.